వరంగల్ వాయిస్
Evening Daily
సంపుటి : 04 | సంచిక : 351
పేజీలు : 08 | వెల: రూ.5/-
గురువారం
నవంబర్ 13, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

## పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి



- బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు తగవు
- శాసనమండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి

8లో..



8లో..

## చెట్టును ఢీకొట్టిన కారు

☐ ఇద్దరు మృతి మరో ఇద్దరికి గాయాలు



8లో..

## బస్సులు పోయే.. పడవలు వచ్చే

- బీజేపీ వినూత్న నిరసన
- వరంగల్ బస్టాండ్ నిర్మించాలంటూ డిమాండ్
- పడవ ప్రయాణాన్ని ప్రారంభించిన గంట రవికుమార్
- సీఎం, మాజీ సీఎం, స్థానిక మంత్రికి ఉచిత ప్రయాణం అంటూ ఆఫర్

# ఎవరి ధీమా వారిదే..




JUBILEE HILLS A.C. BY ELECTION
EXIT POLL SURVEY

| CONGRESS | BRS | BJP | OTHERS |
|---|---|---|---|
| 47.49 | 39.25 | 9.31 | 3.95 |
| (+/-3%) | (+/-3%) | (+/-2%) | (+/-1%) |

వివరాలు 2లో..

- ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ
- జూబ్లీహిల్స్ విజయావకాశాలపై పార్టీల విశ్లేషణ
- హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం
- సైలెంట్ ఓటింగ్ పైనే బీఆర్ఎస్ ఆశలు
- స్వల్ప మెజార్టీతోనే విజయావకాశాలు
- మరో 12 గంటల్లో తేలనున్న ఫలితం

అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. విమర్శలు, ప్రతివిమర్శలు, సవాళ్లు, ప్రతిసవాళ్లతో రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిచేదెవరో శుక్రవారం తేలనుంది. ఫలితం మరో 12 గంటల్లో తేలనున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఎవరికివారు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకోవాలని బీఆర్ఎస్, ఎలాగైనా జూబ్లీహిల్స్‌పై జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ అధికార కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపడంతో ఆ పార్టీ నేతల్లో జోష్ కనిపిస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ల మధ్య మూడు నుంచి ఏడు శాతం ఓట్ల వ్యత్యాసాన్ని చూపుతున్న నేపత్యంలో ప్రతిపక్షం కూడా గెలుపు అవకాశాలపై విశ్లేషణ చేస్తోంది. అయితే బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ నుంచి దీపక్ రెడ్డి నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడ్డారు. హోరాహోరీ సాగిన ఈ పోటీలో విజయం ఎవరిని వరించనుందో మరి కొద్ది గంటల్లో తేలనుంది. - వరంగల్ వాయిస్ ప్రతినిధి









# ఎవరి ధీమా వారిదే..

- ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ
- జూబ్లీహిల్స్ విజయావకాశాలపై పార్టీల విశ్లేషణ
- హోరాహోరీగా పోరాడిన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ
- ఎగ్జిట్ పోల్ సర్వేతో కాంగ్రెస్‌లో ఉత్సాహం సైలెంట్ ఓటింగ్ పైనే బీఆర్ఎస్ ఆశలు
- స్వల్ప మెజార్టీతోనే విజయావకాశాలు
- మరో 12 గంటల్లో తేలనున్న ఫలితం

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర ఉత్కంఠ రేపిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అధికార, విపక్షాల మధ్య నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ పోరులో గెలుపు ఎవరిని వరించనుందో శుక్రవారం తేలనుంది. ఫలితం మరో 12 గంటల్లో వెల్లడి కానున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు ఎవరికివారు తమ విజయం ఖాయమని గట్టి ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్, ఇక్కడ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్ సర్వశక్తులూ ఒడ్డి పోరాడాయి. మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ కాంగ్రెస్ వైపు మొగ్గు చూపడంతో అధికార పార్టీ నేతల్లో ఉత్సాహం కనిపిస్తోంది. కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. అయితే, సర్వేల ఫలితాలను ఏమాత్రం లెక్కచేయని బీఆర్ఎస్ నేతలు సైలెంట్ ఓటింగ్ తమకే అనుకూలంగా ఉందని, విజయం తమదేనని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ ఉప ఎన్నికలో మొత్తం 58మంది బరిలో నిలువగా ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత, కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీజేపీ నుంచి దీపక్ రెడ్డి నువ్వా నేనా అన్నట్లుగా పోటీ పడ్డారు. మూడు ప్రధాన పార్టీలు సుమారు నెల రోజులపాటు నియోజకవర్గంలోనే తమ నాయకత్వాన్ని మోహరించి తీవ్రంగా శ్రమించాయి.

### పోలింగ్ శాతంపై విశ్లేషణ..

జూబ్లీహిల్స్ ఓటర్లు మరోసారి తమ వైఖరిని నిరూపించారు. ఈ నియోజకవర్గంలో సాధారణంగా పోలింగ్ 50 శాతానికి మించదు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 47.49 శాతం పోలింగ్ నమోదు కాగా, తాజా ఉప ఎన్నికలో ఒక్క శాతం మాత్రమే పెరిగి 48.49 శాతం పోలింగ్ నమోదైంది. నియోజకవర్గంలో 4.01 లక్షల ఓటర్లు ఉండగా, కేవలం 1,94,631 మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు జిల్లా ఎన్నికల అధికారులు బుధవారం అధికారికంగా ప్రకటించారు. ఇందులో 99,771 మంది పురుషులు ఓటు వేశారు. బస్తీల్లోని ఓటర్లు ఓటు వేసేందుకు ఆసక్తి చూపగా, అపార్ట్‌మెంట్లలో నివసించే వారు చాలా వరకు ఓటు వేయలేదని విశ్లేషకుల అంచనా వేశారు. మరోవైపు కొత్తగా ఓటుహక్కు వచ్చిన యువత ఓటు వేసేందుకు ఉత్సాహం కనబర్చారు. ప్రైవేట్ ఉద్యోగులకు సెలవులు లేకపోవడం, పోలింగ్ బూత్‌ల వరకు ఓటర్లను రప్పించడంలో రాజకీయ పార్టీలు విఫలం కావడం వంటి కారణాలు పోలింగ్ శాతం తగ్గడానికి దోహదపడ్డాయని చెబుతున్నారు.

### 10 రౌండ్లలో లెక్కింపు..

ఓట్ల లెక్కింపునకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. యూసుఫ్‌గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో శుక్రవారం ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. మొత్తం 42 టేబుళ్లపై 10 రౌండ్లలో ఓట్ల లెక్కింపు పూర్తి చేయాలని నిర్ణయించారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్ ఓట్లను లెక్కించిన తర్వాతే ఈవీఎంలలోని ఓట్ల లెక్కింపు మొదలవుతుంది. ఉదయం 8.45 గంటలకల్లా తొలి రౌండ్ ఫలితం వెల్లడి కానుంది. మధ్యాహ్నం ఒంటి గంటలోపే తుది ఫలితాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

### త్రివిధ భద్రత..

కౌంటింగ్ కేంద్రం వద్ద గతంలో ఎన్నడూ లేని విధంగా పటిష్టమైన మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, సాయుధ బలగాలతో 24 గంటల పహారా కొనసాగుతోంది. స్టేడియానికి 100 మీటర్ల మేర ఆంక్షలు అమలులో ఉంటాయని పోలీస్ ఉన్నతాధికారులు ప్రకటించారు. కౌంటింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లను పూర్తిగా నిషేధించారు. కౌంటింగ్ సిబ్బంది సైతం నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలంటూ ఆదేశాలు జారీ చేశారు. ఏది ఏమైనా శుక్రవారం మధ్యాహ్నం తుది ఫలితం వెల్లడయ్యే వరకు ఉత్కంఠ తప్పదు.





## బురద రాజకీయాలు మానండి

- ఫొటోలకే పరిమితమైన గత పాలకులు
- అండగా నిలిచిన ప్రజా ప్రభుత్వం
- ప్రతిపక్షాలకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హితవు

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మొంథా తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరంగల్, హనుమకొండ జిల్లాలకు రూ.12.08 కోట్ల వరద సాయం మంజూరు చేశామని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రకటించారు. ఇందులో వరంగల్ జిల్లాకు రూ.5.05 కోట్లు, హనుమకొండ జిల్లాకు రూ. 7.03 కోట్లు ఉన్నాయన్నారు. తుఫాన్ కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం మంజూరు చేస్తుంటే ఇది గిట్టని ప్రతిపక్ష పార్టీలు బురద రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నగర మేయర్, పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణతో కలసి నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 48 కాలనీలు నీట మునిగాయన్నారు. మొత్తం 4,790 ఇళ్లు వరద నీటికి దెబ్బతిన్నాయని, ఇందుకుగాను ప్రభుత్వం రూ. 7,18,50,000 నిధులు విడుదల చేసిందన్నారు. ఈ సంఖ్య కేవలం అంకెలు కాదు ఇవి ప్రభుత్వానికి ప్రజల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఈ సమావేశంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### రైతు అభ్యున్నతే లక్ష్యం..

రైతు పండించిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, ప్రజా ప్రభుత్వం రైతు అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందని వరంగల్లు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేట సోమిడిలో నూతనంగా వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. గతంలో కొనుగోలు కేంద్రం అందుబాటులో లేక రైతు దూర ప్రాంతాలకు ధాన్యాన్ని తరలించి అమ్మేవారని వారి ఆవేదన అర్థం చేసుకుని రైతుల పక్షపాతిగా నిలిచిన ఎమ్మెల్యే నాయినికి స్థానిక రైతులు సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ జక్కుల రవీందర్, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

- పర్యాటకం అంటేనే 'ములుగు'
- ప్రజా సంక్షేమం, అభివృద్ధి రెండు కండ్ల లాంటివి
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

**వరంగల్ వాయిస్, వెంకటాపూర్ :** ములుగు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, ములుగు పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలంలోని పాలంపేట రామప్ప సరస్సులో రూ.13 కోట్లతో చేపట్టిన ద్వీపం అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డిలతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రామప్ప సరస్సులో ద్వీపం అభివృద్ధి చేయటానికి నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా శివుడి విగ్రహం ఏర్పాటు చేయడానికి, చెరువు మధ్యలో 20 ఎకరాల స్థలం ఉండగా ఏడు ఎకరాలలో టూరిజం శాఖ ద్వీపం నిర్మాణం చేపట్టడం జరుగుతోందన్నారు. రామప్ప సరస్సులో ఎంత నీరొచ్చినా ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పనులు పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. సహజ సిద్ధమైన ఈ ప్రాంతంలో ఆధ్యాత్మికంగా యోగ, పూజలు, శివతాండ నృత్యాలు చేసుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు. ఎనిమిది వందల సంవత్సరాల చరిత్ర కలిగిన రామప్పకు ఇప్పటికే యునిస్కో గుర్తింపు వచ్చిందని, ఆలయ సమీపంలో ఆడిటోరియం నిర్మాణం పూర్తి కావడమే కాకుండా ఆలయాల పునరుద్ధరణ పనులు చురుకుగా కొనసాగుతున్నాయని తెలిపారు. ములుగు మండలం ఇంచర్ల గ్రామ సమీపంలో రూ.35 కోట్లతో హంపి థియేటర్ ను ఏర్పాటు చేసి హస్తకళల తయారీకి అవకాశం కల్పించడం జరుగుతుందని, రూ.125 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాల భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. అదే ప్రాంతంలో విలేజ్ పార్క్ తో పాటు నూనె తయారు చేసే కంపెనీ ఏర్పాటు కాబోతున్నదని, గోవిందరావుపేట మండలం లక్నవరం సరస్సులో మరికొన్ని ఐలాండ్ ల నిర్మాణం ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. తాడువాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దెల పున నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, మంగపేట మండలం మల్లూరు లోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో టూరిజం ఇంజనీరింగ్ డీఈ ధనరాజ్, ఏఈ విజయ్, తహసిల్దార్ గిరిబాబు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. అదే విధంగా గట్టమ్మ వద్ద రూ.3.62 కోట్లతో 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్., గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డిలతో కలసి భూమి పూజ చేశారు.



# హలో బీసీ..చలో కామారెడ్డి

- బీసీ రిజర్వేషన్లకై 'కామారెడ్డి ఆక్రోశ సభ'
- రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చాలి
- 15న కామారెడ్డిలో మహాసభ



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** 42శాతం బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఈనెల 15న కామారెడ్డిలో నిర్వహించనున్న 'బీసీ ఆక్రోశ సభ'ను విజయవంతం చేయాలని ప్రముఖులు పిలుపునిచ్చారు. ఈ మేరకు వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ–జేఏసీ చైర్మన్ డాక్టర్ చందా మల్లయ్య పద్మశాలి, రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి డాక్టర్ కూరపాటి రమేష్ సంయుక్తంగా ప్రకటన విడుదల చేశారు. ఈ సభ ముఖ్య లక్ష్యం 42 శాతం బీసీ రిజర్వేషన్లను విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో సాధించుకోవడం. ప్రధానంగా 42శాతం బీసీ రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలి. రిజర్వేషన్లను న్యాయపరమైన రక్షణ కోసం రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలి. ప్రభుత్వం గతంలో ప్రకటించిన 'కామారెడ్డి డిక్లరేషన్' హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రిటైర్డ్ చీఫ్ జస్టిస్ జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర చైర్మన్ చిరంజీవులు, బీసీ ఎస్సీ ఎస్టీ – జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్, బీసీ పొలిటికల్ ఫ్రంట్ స్టేట్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్ గార్ల పిలుపు మేరకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 15న కామారెడ్డిలో జరిగే ఈ చరిత్రాత్మక సభకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలు, మేధావులు, విద్యావంతులు, విద్యార్థులు, మహిళలు రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని డాక్టర్ చందా మల్లయ్య, డాక్టర్ కూరపాటి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ కోఆర్డినేటర్ మేకల సుమన్, ఇంటలెక్చువల్ ఫోరం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ కే వీరస్వామి, సేవాలాల్ సేన వరంగల్ జిల్లా అధ్యక్షులు ఇస్లావత్ మోహన్ నాయక్, హనుమకొండ జిల్లా కార్యదర్శి గుగులోతు రాజన్న నాయక్, గొల్లపల్లి సురేష్ గౌడ్, మాటేటి బాలకృష్ణ, కిరణ్ పద్మశాలి, సిలువేరు రవి, కట్కూరి సునీల్, కెమ్ సత్తి నాగరాజు, రొడ్డ మురళీకృష్ణ, దామెర శ్రావణ్, ఇల్లందుల సుమన్, జన్ను కళ్యాణ్ పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు టీకాలు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మున్సిపాలిటీ పరిధిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు మహబూబాబాద్ జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ బోడేపూడి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలో మొత్తం 338 పశువులకు టీకాలు వేయడం జరిగిందని ఆయన వెల్లడించారు.నాలుగు నెలలు దాటిన దూడల నుండి చూడి పశువులు, పాడి పశువులతో సహా అన్ని రకాల పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని డాక్టర్ కిరణ్ కుమార్ ఈ సందర్భంగా రైతులకు సూచించారు. ఈ టీకాల కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ నాగేశ్వర రావు, సిబ్బంది చంద్రయ్య, సులేమాన్, పాషా, పశుమిత్రులు అశోక్, రజనీ, చేతన్, రశీదు పాల్గొన్నారు. అలాగే రైతులు లింగయ్య, కుమారస్వామి, సురేష్, ఉపేందర్ లు కూడా పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



**వరంగల్ వాయిస్, నడికూడ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హుజురాబాద్ పట్టణానికి చెందిన గంగిశెట్టి మధురమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు రిటైర్డ్ గణిత ఉపాధ్యాయులు గంగిశెట్టి జగదీశ్వర్ సహకారంతో పదో తరగతి విద్యార్థులందరికీ పరీక్ష ప్యాడ్ లను ఉచితంగా పంపిణీ చేసినట్లు పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దొంతుల శ్రీనివాస్ తెలిపారు. అదే విధంగా నడికూడ మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న వారందరికీ దాదాపు 70పరీక్షా ప్యాడ్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సురేష్ బాబు, రిటైర్డ్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయులు జయ శివ చేతన్, సుమలత, శ్రవణ్ కుమార్ ,శ్రీనివాసరెడ్డి , ఎండీ సుభాని ,శివకుమార్, శారద తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

- పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మూడు దశల పోరాటంలో భాగంగా, గురువారం దంతాలపల్లి TPTF మండల శాఖ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరించారు. ముఖ్య అతిథి, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ శాఖ విద్యారంగ ఉద్యోగుల పరిస్థితి దయనీయంగా మారిందని పేర్కొన్నారు. 14 సంవత్సరాల నుండి ఉపాధ్యాయ పోస్టులు, 30 సంవత్సరాల నుండి నాలుగో తరగతి ఉద్యోగుల, క్లర్కుల పోస్టులు మంజూరు చేయడం లేదు. రాష్ట్రంలోని అన్ని గిరిజన వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలుగా కన్వర్ట్ చేయడంలో జాప్యం. విద్యాశాఖలో ద్వితీయ శ్రేణి భాషా పండితులు, పీఈటీ పోస్టులను స్కూల్ అసిస్టెంట్‌గా ఉన్నతీకరించి రెండేళ్లు గడిచినా, గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న పండిట్, పీఈటీ పోస్టులను ఉన్నతీకరించకుండా వివక్ష చూపిస్తున్నారు. ఎన్నికల హామీ మేరకు కాంట్రాక్టు ప్రెసిడెంట్ టీచర్లకు మినిమం టైమ్ స్కేల్ వర్తింపజేయకపోవడం, డైలీ వైస్ ఔట్‌సోర్సింగ్ వర్కర్ల జీతాలు తగ్గించడం, వారికి సమాన పనికి సమాన వేతనం చెల్లించకపోవడం, సకాలంలో జీతాలు ఇవ్వకపోవడం. జిల్లా కార్యదర్శి టి.రవీందర్ మాట్లాడుతూ డిప్యుటేషన్ల పేరుతో ఉపాధ్యాయులను రాష్ట్ర స్థాయి నుంచి అంతర్ జిల్లా స్థాయికి మారుస్తున్నారని, అన్ని జిల్లాలలో ఒకే విధమైన పరిపాలన, అకాడమిక్ విధానాలు అమలు కావడం లేదని తెలిపారు. అలాగే, ఉపాధ్యాయుల సెలవు మంజూరీ అధికారాలను తొలగించడం, కారుణ్య నియామకాలలో జాప్యం జరగడం వంటి సమస్యలను లేవనెత్తారు. సమస్యల పరిష్కారం కోసం ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడంతో ఈ పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు నాయకులు తెలిపారు. గురువారం, శుక్రవారం అన్ని పాఠశాలలలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ నెల 24న జిల్లా కేంద్రాలలోని ఐటీడీఏ లేదా కలెక్టరేట్ కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శన. దశ 3 డిసెంబర్ 12న కమిషనర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనకు పిలుపునిచ్చిందన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాలను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి చింతల సురేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన గడ్డల రాములు వ్యవసాయ పొలంలో సుమారు 65 సంవత్సరాల వయస్సు గల గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని ఎస్సై ప్రవీణ్ తెలిపారు. గడ్డల రాములు తన పొలం పనులకు వెళ్లగా, అక్కడ దుర్వాసన రావడంతో పరిశీలించగా ఈ మృతదేహం కనిపించింది. వెంటనే ఆయన పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి వయస్సు సుమారు 65 సంవత్సరాలు, లేత గులాబీ రంగు లుంగీ, నీలి రంగు చొక్కా ధరించి ఉన్నారు. మృతదేహం వద్ద ఎటువంటి గుర్తింపు ఆధారాలు లభ్యం కాలేదు. మృతుడి వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే, పూర్తి సమాచారం కోసం పర్వతగిరి ఎస్సై ఫోన్ నంబర్ 87126 85242, పోలీస్ స్టేషన్ నంబర్ 87126 85028లకు సంప్రదించాలని ఎస్సై ప్రవీణ్ విజ్ఞప్తి చేశారు.

## జిల్లా స్థాయి కబడ్డీ జూనియర్ ఎంపికలు

### 16న శ్రీవాణి గురుకులంలో సెలక్షన్

**వరంగల్ వాయిస్, జనగామ :** జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాల, బాలికల జిల్లా స్థాయి కబడ్డీ జట్ల ఎంపికలను ఈ నెల 16న నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రకటించింది. ఈ ఎంపికలు స్టేషన్ ఘనపూర్ పట్టణంలోని శ్రీవాణి గురుకులంలో ఉదయం 10:30 గంటలకు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి, అధ్యక్షులు ఎర్రోళ్ల కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, కోశాధికారి ఎదునూరి ఉప్పలయ్య, పీడీ సంబన్న సంయుక్తంగా ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. సెలక్షన్స్‌కు హాజరయ్యే క్రీడాకారులు తమ వెంట ఒరిజినల్ ఆధార్ కార్డు, ఎస్ఎస్‌సి మెమో తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. బాలికలు20 సంవత్సరాల లోపు 29 డిసెంబర్ 2005 తర్వాత జన్మించిన వారై ఉండాలి. బాలురు 20 సంవత్సరాల లోపు 18 జనవరి 2006 తర్వాత జన్మించిన వారై ఉండాలి. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జరిగే టోర్నమెంట్‌లలో జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారు. బాలికల రాష్ట్ర స్థాయి టోర్నమెంట్డిసెంబర్ 2 నుంచి డిసెంబర్ 4 వరకు నల్గొండ జిల్లాలో జరుగుతుంది. బాలుర రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ డిసెంబర్ 5 నుంచి డిసెంబర్ 7 వరకు మహబూబ్ నగర్ జిల్లాలో జరుగుతుంది. మరిన్ని వివరాల కోసం క్రీడాకారులు 83282 11430, 90102 55898 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

## పద్మశాలి వనభోజనానికి మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** పద్మశాలి కులస్థులు నిర్వహించనున్న కార్తీక సామూహిక వనభోజన మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ని ముఖ్య అతిథిగా పోపా (పద్మశాలి ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) రాష్ట్ర ప్రతినిధులు ఆహ్వానించారు. పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రతినిధులు గురువారం మంత్రి సురేఖ స్వగృహంలో ఆమెను కలిసి, ప్రత్యేకంగా ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పద్మశాలి వనభోజన ఆహ్వాన కరపత్రాలను మంత్రి ఆవిష్కరించారు. ఈ నెల 16 ఆదివారం రోజున ఖిలా వరంగల్ వాకింగ్ గ్రౌండ్ లో పద్మశాలి కార్తీక సామూహిక వనభోజన మహోత్సవం నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరవుతానని మంత్రి కొండా సురేఖ హామీ ఇచ్చినట్లు పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ తెలిపారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో పోపా రాష్ట్ర ప్రతినిధులు ధర్మపురి రాజగోవిందు, గోషికొండ సుధాకర్, జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్, రాష్ట్ర చేనేత నాయకులు చిప్ప వెంకటేశ్వర్లు, మంతెన సునీత తదితరులు పాల్గొన్నారు.

# అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

■ కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, మల్హర్/ భూపాలపల్లి :** భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంలో ప్రగతి రాకుంటే చార్జెస్ ఫ్రేమ్ చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తహసీల్దార్లను హెచ్చరించారు. గురువారం ఐడీఓసీ కార్యాలయంలో భూ భారతి, రెవెన్యూ సదస్సులు, సాదా బైనామా దరఖాస్తులు పరిష్కారంపై అన్ని మండలాల తహసీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం వరకు రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. లక్ష్యాన్ని పూర్తి చేయని తహసీల్దారులకు చార్జెస్ ప్రేమ్ చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఆరు నెలలు గడిచినా దరఖాస్తుల పరిష్కారంలో ఆశించిన స్థాయిలో ప్రగతి కనబడకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తప్పవని, అవసరమైతే చార్జీలు ఫ్రేమ్ చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను శనివారం నాటికి పూర్తిచేయాలని, రేయింబవళ్లు పనిచేసి పూర్తి చేయాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. దరఖాస్తులు పరిష్కారంపై ప్రభుత్వం చాలా ఫోకస్ చేస్తున్నదని, ప్రతి వారం సీసీఎల్ఏ సమీక్ష నిర్వహిస్తున్నారని జాప్యం చేయొద్దని ఆయన స్పష్టం చేశారు. ప్రతి సమావేశంలో పూర్తి చేస్తామని చెపుతున్నారు కానీ ఇంకా పెండింగ్ ఉన్నాయని కారణాలు చెప్పొద్దని అన్నారు. దరఖాస్తు తిరస్కరించిన సందర్భంగా కారణాలను పోర్టల్ లో అప్ లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు డిస్నీల్యాండ్ విద్యార్థులు



**వరంగల్ వాయిస్, దామెర :** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురులో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి తాంగ్ తా పోటీల్లో దామెరలోని డిస్నీల్యాండ్ స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఐదుగురు విద్యార్థులు ప్రథమ స్థానం దక్కించుకోవడం తమ పాఠశాలకు గర్వకారణమని స్కూల్ యాజమాన్యం తెలియజేసింది. అండర్-17 లో కోరె ప్రమోద్ సాయి 10వ తరగతి, కడారి కార్తికేయ, 10వ తరగతి, దద్దు అభిరామ్ 8వ తరగతి, అండర్-14 ఎల్.విష్ణు 8వ తరగతి, అండర్-14 విభాగంలో కసగాని జై గౌడ్, 7వ తరగతి లు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల యాజమాన్యం సభ్యులు దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మీనివాసం, శోభారాణి, రాకేష్ భాను, దినేష్ చందర్ లు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా విద్యార్థుల కోచ్ వెంకటేష్ను, అలాగే ప్రతిభ చూపిన విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, మరియు తల్లిదండ్రులు ప్రశంసించారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

## ప్రైవేటు విద్యాసంస్థల ఆరోపణలు అర్థరహితం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** కేయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు, తమపై ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాలు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. విద్యార్థి సంఘ నాయకులపై ప్రైవేటు యజమాన్యం చేసిన దాడిని నిరసిస్తూ, గురువారం కేయూ ప్రాంగణంలో విద్యార్థి నాయకులు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపారు. విద్యార్థి సంఘ నాయకులపై దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలి. కనీస నిబంధనలు పాటించకుండా విద్యార్థులను మోసం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల యజమాన్యాలపై చీటింగ్ కేసులు నమోదు చేయాలి. ప్రైవేటు విద్యాసంస్థలు చేస్తున్న విద్యా వ్యాపారం, దోపిడీని కప్పిపుచ్చుకోవడం కోసమే విద్యార్థి సంఘాలపై నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని నాయకులు పేర్కొన్నారు. కేసుల పేరుతో విద్యార్థి సంఘాలను బెదిరించాలని చూడటం దారుణమన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల అక్రమ వ్యాపారంపై తమ పోరాటాలు కొనసాగుతాయని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేయూ ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మహా యాగానికి భారీ ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, దామెర:** భారతదేశ యోగివర్యులు, సద్గురువులు అవధూత భగవాన్ శ్రీశ్రీశ్రీ రామదూత స్వామి ఆధ్వర్యంలో జరగనున్న శ్రీ సువర్ణ లక్ష్మి దాంపత్య వ్రత మహా యాగం కోసం దామెర మండలంలో విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 16 ఆదివారం రోజున దామెర మండలంలోని ఏకశిలా పాఠశాల ఎదురుగా, అమృత వ్యాలీ, జాతీయ రహదారి 163 ప్రక్కన స్వామి ఈ మహా యాగంలో పాల్గొని కలశపూజ, అభిషేకములు, హోమాలను నిర్వహించనున్నారు. ఈ యాగంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. యాగానికి లక్షలాది మంది భక్తులు, వీఐపీలు, అధికారులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, నిర్వాహకులు ప్రధానంగా ఈ కింది వసతులపై దృష్టి సారించి, ఏర్పాట్ల తీరును పరిశీలించారు. ఈ భారీ కార్యక్రమానికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించేందుకు ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి.

## బీసీల మహా దీక్షకు ఎల్ హెచ్ పీఎస్ నంగారా భేరి మద్దతు




**వరంగల్ వాయిస్, కేయూ :** 42 శాతం రిజర్వేషన్ల కోసం స్థానిక ఏకశిల పార్క్‌లో బీసీలు చేపట్టిన మహా దీక్షకు ఎల్ హెచ్ పీఎస్ నంగారా భేరి పూర్తి మద్దతు ప్రకటించింది. ఎల్ హెచ్ పీఎస్ నంగారా భేరి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ సునీల్ నాయక్ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతు ఇస్తున్నప్పటికీ, అసెంబ్లీలో కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్ బిల్లు పెట్టిన తర్వాత కూడా పార్లమెంటులో బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలు ఈ విషయంపై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన ప్రశ్నించారు. బీజేపీ కేవలం ఒక బీసీ ప్రధానమంత్రిని షోకాజ్ బొమ్మగా పెట్టి, దాని వెనుక ఆర్ఎస్ఎస్ కుట్రలు చేస్తుందని ఆయన ఆరోపించారు. ఈడబ్ల్యూఎస్ కు 10శాతం రిజర్వేషన్ ఇచ్చిన విధంగానే, ఈ కేంద్ర ప్రభుత్వం కూడా బీసీ రిజర్వేషన్ల విషయంలో తక్షణమే చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీల ఉద్యమానికి తమ ఎల్ హెచ్ పీఎస్ తరపున పూర్తి స్థాయిలో మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీపీఎన్, మల్లు నాయక్, జగపతి లోక్ నాయక్, క్రాంతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్మైల్ స్కూల్ యజమానిపై దాడి హేయనీయం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** నగరంలోని స్మైల్ డీజీ స్కూల్ యజమాని మండ శ్రీనివాస్ వర్మపై నిన్న పీడీఎస్ యూ విద్యార్థి సంఘం నాయకులు దాడి చేయడాన్ని పెరిక కుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ దాడి ఘటనపై చర్చించడానికి పెరిక కుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అత్యవసర సమావేశం నిర్వహించారు. పెరిక కుల సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు సోమిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ దాడి చేసిన పీడీఎస్ యూ నాయకులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో విద్యా సంస్థలపై ఇలాంటి దాడులు జరగకుండా పోలీసులు కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. అల్లం రాజేశ్ వర్మ మాట్లాడుతూ కుల, మతాలకు అతీతంగా విద్యాబోధన చేస్తున్న బీసీ (పెరిక) కులానికి చెందిన వ్యక్తిపై దాడిని సమాజం మొత్తం ఖండించాలి. దాడి చేసినవారే తిరిగి, స్కూల్ యజమాని తమను కులం పేరుతో దూషించాడని ఆరోపించడం సరికాదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చే నాయకులు ఈ దాడిపై తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో పెరిక కుల సంఘం జిల్లా కోశాధికారి బుద్దె గణేశ్, ఉపాధ్యక్షులు దొంగరి శ్రీనివాస్, నల్లపు కోటేశ్వర్, చిట్టి బొమ్మల భిక్షపతి, అచ్చె జగన్, మరో 50 మంది పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా పోరాటం చేయాలి

◆ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్



**వరంగల్ వాయిస్, కేయూ:** కాకతీయ యూనివర్సిటీలోని మహాత్మ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో, బీసీ విద్యార్థి జేఏసీ చైర్మన్ ఆరెగంటి నాగరాజు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నాలుగో రోజు ధర్మ దీక్షకు మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ అమలయ్యే వరకు నిరంతరం ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉంది. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నప్పటికీ బీసీలకు రిజర్వేషన్లు అమలు కాకపోవడం వల్ల తీవ్రమైన నష్టం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా, కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి. ఈ లక్ష్యం సాకారం కావాలంటే, బీసీ సంఘాల నాయకులు, రాజకీయ నాయకులతో కలిసి అఖిలపక్షం ఏర్పాటు చేసి, పార్టీలకతీతంగా పోరాటం చేయాలి. పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడితేనే 42 శాతం రిజర్వేషన్లు సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఆశయం నెరవేరాలని ముందుగా కోరుకున్న వారిలో తాను మొదటివాడినని తెలిపారు. బీసీలందరూ ఒక్కతాటిపైకి వచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేసి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి రిజర్వేషన్లను అమలు చేయించే విధంగా పోరాటాలు కొనసాగించాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం, దీక్షలో కూర్చున్న బీసీ విద్యార్థి జేఏసీ నాయకులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి జేఏసీ నాయకులు నాగరాజ్ పటేల్, తిరుపతి, అజయ్ సింగ్, బీఆర్ఎస్వీ నాయకులు శరత్ గౌడ్, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- కలెక్టర్ స్నేహ శబరీష్
- ఐకేపీ సెంటర్ల ఆకస్మిక తనిఖీ
- అసౌకర్యాలపై ఆగ్రహం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత అధికారులను, సెంటర్ల నిర్వాహకులను ఆదేశించారు. గురువారం, కలెక్టర్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని సూరారం, ఎల్కతుర్తి లో ఐకేపీ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సూరారం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద తాగునీరు, నీడ వంటి సరైన వసతులు లేకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా లేకపోవడం, కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపై నిర్వాహకులను ప్రశ్నించారు. ఎల్కతుర్తి కొనుగోలు కేంద్రంలోనూ రికార్డులు, కొనుగోలు వివరాలను పరిశీలించి, అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. కలెక్టర్ స్నేహ శబరీష్ ధాన్యం కొనుగోలు ప్రక్రియపై ఈ కింది ముఖ్య ఆదేశాలు, సూచనలు జారీ చేశారు. ధాన్యంలో తేమ శాతాన్ని పరిశీలించి కొనుగోలు చేసిన వెంటనే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలి. వ్యవసాయ విస్తరణ అధికారులు (AEO) టోకెన్ ఇచ్చిన తర్వాతే సెంటర్ నిర్వాహకులు ధాన్యం కొనుగోలు చేయాలి. గన్నీ సంచులు సరిపోను కేంద్రాల వద్ద ఉండాలి. అవసరం మేరకు ఏపీవోకు సమాచారం అందించి ఇండెంట్ పెట్టించాలి. ప్రతి కేంద్రం వద్ద ధాన్యానికి సంబంధించిన కనీస మద్దతు ధర, తేమ శాతం వివరాలు తెలిపే బ్యానర్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. బ్యానర్‌లో ఫిర్యాదుల కోసం రైతులకు ఉపయోగపడే విధంగా కంట్రోల్ రూమ్ నంబర్ ఉంచాలి. తాగునీరు, నీడ సౌకర్యాలు, గన్నీ సంచులను భద్రపరచుకోవడానికి గది తప్పనిసరిగా ఉండాలి. ధాన్యాన్ని వర్షాల నుండి కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలి. ప్యాడీ క్లీనర్ల ద్వారా ధాన్యాన్ని క్లీన్ చేసుకునేలా సౌకర్యం ఉండాలి. రైతులు ధాన్యాన్ని సొంత ఖర్చులతో తరలించవద్దు. కాంట్రాక్టు పూర్తి కాగానే ప్యాడీ ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ల ద్వారానే మిల్లులకు తరలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, స్థానిక తహసిల్దార్ ప్రసాదరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రం మెడలు వంచైనా బీసీ రిజర్వేషన్లు సాధిస్తాం



**వరంగల్ వాయిస్, హనుమకొండ:** రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు, విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ సాధన లక్ష్యంగా హనుమకొండలోని ఏకశిలా పార్క్ వద్ద బీసీల ధర్మ పోరాట దీక్ష కార్యక్రమం జరిగింది. బీసీ జేఏసీ వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన ఈ దీక్ష నిర్వహించారు. సామాజిక ఉద్యమ నాయకులు కూరపాటి వెంకటనారాయణ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు.వద్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో అగ్రవర్ణాల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్లు వస్తే ఆధిపత్య కులాల పెత్తనం నడవదని భావించి రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఇకనుండి బీసీలు చేసే ఉద్యమాలతో "ఢిల్లీ పెద్దల దిమ్మ తిరగాలె" అని ఆయన పిలుపునిచ్చారు. దీక్షకు మద్దతు తెలిపేందుకు వచ్చిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను తగ్గించి, బీసీలకు తీవ్రమైన అన్యాయం చేసి భూగర్భంలో కలిసిపోయిందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదింపజేసిన బీసీ బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అడ్డుకుంటుంది, అలా అయితే బీజేపీ కాలగర్భంలో కలవడం ఖాయమన్నారు. మాజీ శాసనసభ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి మరియు వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ లు మద్దతు తెలిపి మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తూతూ మంత్రంగా కులగణన చేసి, బీసీలను మభ్య పెడుతోందని విమర్శించారు. ఈ దీక్షలో మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీసీ జేఏసీ నాయకులు కూరపాటి వెంకట్ నారాయణ, డా.కూరపాటి రమేష్, వీరస్వామి, గడ్డం భాస్కర్, దాడి మల్లయ్య యాదవ్, బోనగాని యాదగిరి గౌడ్, దొడ్డేపల్లి రఘుపతి, ఎల్లయ్య, సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, వల్లాల జగన్, చాపార్తి కుమార్ గాడ్గే, జాగృతి శ్రీశైలం, డాక్టర్ జగదీష్ ప్రసాద్, ఎర్రజు బిక్షపతి, చోళ్ళేటి కృష్ణమాచారి, గిరిబోయిన రాజయ్య యాదవ్, చంద మల్లయ్య, అరె కటిక సురేష్, వేముల మహేందర్ గౌడ్, కాసగాని అశోక్ గౌడ్, భీమగాని యాదగిరి గౌడ్, గొట్టె మహేందర్, తెల్లా సుగుణ, కిషోర్, చాగంటి రమేష్, మౌనిక తదితరులు ఈ దీక్ష లో పాల్గొన్నారు.

# రాజ్యాంగ సవరణతోనే బీసీ రిజర్వేషన్లు సాకారం

- సీఎం రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి
- ముంజాల భిక్షపతి గౌడ్ డిమాండ్



**వరంగల్ వాయిస్, ములుగు :** బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించేందుకు రాజ్యాంగ సవరణే ఏకైక మార్గం అని బీసీ జేఏసీ ములుగు జిల్లా చైర్మన్ ముంజాల భిక్షపతి గౌడ్ స్పష్టం చేశారు. ఈ రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని డిమాండ్ చేస్తూ గురువారం బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ముంజాల భిక్షపతి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి తీసుకువచ్చిన రెండు బిల్లులు, ఆర్డినెన్స్‌ను హైకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. న్యాయస్థానాల్లో ఈ బిల్లులు నిలబడవని తెలిసినా, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం బీసీలను మోసం చేయడానికి ప్రయత్నించిందని ఆయన విమర్శించారు. రాజ్యాంగ సవరణే ఏకైక మార్గం కాబట్టి, బీసీలందరూ రాజకీయాలకు అతీతంగా ఒక్కతాటిపైకి వచ్చి ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. సీఎం రేవంత్ రెడ్డికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంఘాల జేఏసీ హన్మకొండ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ మాట్లాడుతూ, రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎంపీలు వెంటనే రాజీనామా చేసి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని, తద్వారా బీసీ ఉద్యమానికి మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో డిబీఎఫ్ హన్మకొండ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, వడ్డెర సంఘం జేఏసీ రాష్ట్ర కన్వీనర్ తురక వీరబాబు, బీసీ జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కందగట్ల సారయ్య, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ సహా బీసీ జేఏసీ నాయకులు గుండమీది వెంకటేశ్వర్లు, బొచ్చు సాంబయ్య, రాణా ప్రతాప్, మహిళా నాయకులు కవిత, లక్ష్మి, సరోజన తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అండర్-19 జోనల్ స్థాయి కబడ్డీ పోటీలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూరు :** అండర్ 19 జూనియర్ స్థాయి కబడ్డీ సెలక్షన్స్ ఈనెల 16న నిర్వహించబడతాయని మండల కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు బరుపట్ల కిరీటి తెలిపారు. హనుమకొండ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ అజీజ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి ఆకుల సారంగపాణి ఆదేశాల మేరకు ఆత్మకూరు, దామెర, హసన్ పర్తి మండలాల డివిజన్ స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల కబడ్డీ క్రీడాకారులు ఆధార్ కార్డు, పదవ తరగతి మెమో జిరాక్స్ అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈనెల 16న ఆత్మకూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పోటీలు నిర్వహిస్తామన్నారు. 18 జనవరి 2006 తర్వాత జన్మించిన వారే అర్హులని ఆయన తెలిపారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులని జిల్లాస్థాయిలో ఈనెల 23న వేలేరు జిల్లా పరిషత్ పాఠశాలలో కబడ్డీ పోటీల నిర్వహించి రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి జోన్ చైర్మన్ అధికం రవీందర్, జోన్ అధ్యక్షులు సెక్రెటరీ గడ్డం రమేష్, శ్రీనివాస్ పి ఈ టి సుభాష్ ఆత్మకూర్ సెక్రెటరీ అనిల్ కుమార్ కబడ్డీ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# బిట్స్ అస్మాక విద్యార్థులకు కలెక్టర్ సత్య శారద ప్రశంసలు



**వరంగల్ వాయిస్, కాశీబుగ్గ :** వరంగల్ కాశీబుగ్గలోని బిట్స్ అస్మాక ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులు, వరంగల్‌లోని ఏవీవీ జూనియర్ కాలేజీలో బుధవారం నిర్వహించిన జిల్లా సైన్స్ మేళాలో తమ వినూత్న నమూనాలను ప్రదర్శించి జిల్లా కలెక్టర్ సత్యశారద, జిల్లా సైన్స్ అధికారి కట్ల శ్రీనివాస్ నుంచి ప్రశంసలు అందుకున్నారు. జి.విశ్వతేజ్"వర్చువల్ టెక్నాలజీ", జి.అభిరామ్"స్మార్ట్ డస్ట్ బిన్", జతిన్ సాయి"ఆటోమెటిక్ డ్రైనేజి క్లీనింగ్ సిస్టమ్" యు.రిత్విక్"విండ్ ఎనర్జీ టు ఎలక్ట్రిసిటీ", విద్యార్థుల సృజనాత్మకతను కలెక్టర్, జిల్లా సైన్స్ అధికారి ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఎన్. సంతోష్ కూడా విద్యార్థులను అభినందించారు.

# ఎంజీఎం ఆస్పత్రిలో విజిలెన్స్ తనిఖీలు

## ఆరోగ్యశ్రీ నిధులపై విచారణ



**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకం నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో, విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. విజిలెన్స్ డీఎస్పీ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం ఎంజీఎం ఆసుపత్రికి చేరుకుంది. 2021 నుంచి 2024 వరకు ఆరోగ్యశ్రీ ద్వారా చేసిన ఆపరేషన్లు, ఆసుపత్రికి వచ్చిన నిధుల వివరాలను రికార్డుల ఆధారంగా పరిశీలించారు. ఈ నాలుగేళ్లలో ఎంజీఎం ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ కింద రూ.30 కోట్లకు పైగా నిధులు అందినట్లు సమాచారం. ఈ నిధులు ఆసుపత్రి అభివృద్ధి కోసం, ఆపరేషన్ చేసిన వైద్యులకు ఫీజు చెల్లించడం కోసం ఉపయోగించాల్సి ఉండగా, అవసరమైన పనులకు కాకుండా అనవసరమైన పనులకు వెచ్చించారనే ఫిర్యాదులు ప్రభుత్వానికి అందడంతో ఈ తనిఖీలు చేపట్టారు. సుమారు రెండు గంటల పాటు తనిఖీలు నిర్వహించి, అవసరమైన వివరాలు, రికార్డులను పరిశీలించి సంబంధిత పత్రాలను తీసుకువెళ్లారు. ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిచంద్రారెడ్డి ఈ విషయంపై స్పందిస్తూ, ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీకి సంబంధించిన నిధుల వ్యవహారంపై విజిలెన్స్ టీమ్ వచ్చి పరిశీలించి వెళ్లారని తెలిపారు. అయితే, ఇది రొటీన్‌గా జరిగే తనిఖీలే అని ఆయన పేర్కొన్నారు.

## పద్మశాలీల వనభోజన మహోత్సవం

### 10 వేల మందికి ఏర్పాట్లు



**వరంగల్ వాయిస్, వరంగల్:** వరంగల్ జిల్లా పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కిలా వరంగల్ గ్రౌండ్ ప్రాంతంలో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం నాయకులు 16న జరగనున్న కార్తీక మాస వనభోజన మహోత్సవం వివరాలను వెల్లడించారు. ఈనెల 16 (ఆదివారం) ఖిలా వరంగల్ గ్రౌండ్ లో నిర్వహించే పద్మశాలీలకు కార్తీక మాస వనభోజన మహోత్సవానికి పద్మశాలి కుల బంధువులు, చేనేత సొసైటీ ప్రతినిధులు, కార్మికులు, పరపతి సంఘం సభ్యులు కుటుంబ సమేతంగా భారీ సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ మహోత్సవంలో సుమారు 10 వేల మందికి వన భోజనం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు రవీందర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీష్ బాబు, జిల్లా కోఆర్డినేటర్ నరేందర్, పట్టణ గౌరవ అధ్యక్షులు గుండేటి నరేంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డీ.ఎస్.మూర్తి, ప్రధాన కార్యదర్శి గోరంట్ల రాజు, యువజన అధ్యక్షుడు బేతి అశోక్ బాబు, పోపో ప్రెసిడెంట్ శామంతుల శ్రీనివాస్, నాయకులు బైరి శ్యాంసుందర్, తాళ్ల సమ్మన్న, వెంకటేశ్వర్లు, తుమ్మ రమేష్, చిలువేరి రాజేందర్, రాసాని శ్రీనివాస్, బైరి మురళీకృష్ణ, ధర్మపురి రాజ గోవిందు, మెరుగు అశోక్, డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మహా అన్నప్రసాద వితరణ



**వరంగల్ వాయిస్, పరకాల:** పట్టణంలోని సుప్రసిద్ధ దేవస్థానమైన శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసోత్సవాల సందర్భంగా గురువారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ అర్చకులు కోమాళ్లపల్లి నాగభూషణ శర్మ, బ్రహ్మశ్రీ కోమళపల్లి సంపత్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజల అనంతరం అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పరకాల వాస్తవ్యులు చందుపట్ల రమణారెడ్డి, రాజేందర్ రెడ్డి సహకరించారు. కార్తీక మాసంలో స్వామివారి దర్శనార్థం విచ్చేసిన భక్తులందరికీ మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరణీయం



**వరంగల్ వాయిస్, నక్కలగుట్ట :** పద్మ విభూషణ్, ప్రజాకవి కాళోజీ నారాయణరావు వర్ధంతి సందర్భంగా గురువారం ఎమ్మెల్యే శ్రీ రాజేందర్ రెడ్డి ఆయన సేవలను స్మరించుకున్నారు. నక్కలగుట్ట ప్రధాన రహదారిలో ఉన్న కాళోజీ విగ్రహానికి స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహోన్నతమైన కాళోజి తెలంగాణ అస్తిత్వాన్ని, సాహిత్య, సాంస్కృతిక గరిమను ప్రపంచానికి చాటేందుకు కవిగా తన కలాన్ని, గళాన్ని ఉపయోగించారని కొనియాడారు. మొత్తంగా తన జీవితాన్ని తెలంగాణ కోసం అర్పించిన కాళోజీ కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈవీ శ్రీనివాస్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

### ◆ అభివృద్ధి పనులకు రేవూరి శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, పరకాల:** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలు నిజమైన అభివృద్ధిని చేరుకుంటాయని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నడికూడ మండలంలోని పలు గ్రామాలలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు, బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఎస్సీ కాలనీల అభివృద్ధి: చర్లపల్లి, పులిగిల్ల, రాయపర్తి, నర్సక్కపల్లి, చౌటుపర్తి, నడికూడ, ధర్మారం, కంఠాత్మకూర్ గ్రామాలలో రూ.1 కోటి 43 లక్షలతో సీఆర్ఆర్ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు, ఎస్సీ కాలనీలలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామం నుండి నర్సింగాపూర్ గ్రామం వరకు ఎస్టీఎస్డీఎఫ్ నిధులతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. వెంకటేశ్వర్లపల్లి, నార్లాపూర్, రాయపర్తి, చర్లపల్లి, నడికూడ గ్రామాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వెంకటేశ్వర్లపల్లి గ్రామంలోని అంగన్వాడీ సెంటర్‌ను ఎమ్మెల్యే గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యంగా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం ప్రత్యేకంగా నిధులు కేటాయించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి పేరుతో దోచుకొని, ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పరకాల డైరీ ని ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు బీమా, సన్న వడ్లకు రూ. 500 బోనస్, మహాలక్ష్మి గ్యాస్ సబ్సిడీ, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇల్లు, కల్యాణ లక్ష్మి వంటి సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందిస్తున్నామని వివరించారు.

## విద్యార్థులు ఆరోగ్యవంతమైన పౌరులుగా ఎదగాలి



**వరంగల్ వాయిస్, నర్సంపేట:** కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు గురువారం నర్సంపేటలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహించిన 'స్ఫూర్తి' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ సాంబశివరావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు భారతదేశానికి భావి పౌరులు కాబట్టి వారికి కొన్ని మెళకువలు అవసరమన్నారు.శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక సమస్యలపై అవగాహన, ఆరోగ్యం, పౌష్టికాహారం అలవర్చుకోవాలి. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు, తోటి వారిపై సానుభూతి కలిగి ఉండాలని, సమస్యల పరిష్కార దిశగా నిర్ణయాలు తీసుకునే విధంగా ప్రవర్తించాలని సూచించారు. సైకియాట్రిస్ట్ డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు సమస్యలను సాధారణంగా పరిష్కరించుకోవాలి కానీ, మానసిక ఒత్తిడికి గురికాకుండా, ఎలాంటి ఉద్వేగానికి లోనుకాకుండా ఉండాలన్నారు. సమస్యలు ఉన్న విద్యార్థినీ విద్యార్థులకు మానసికంగా కౌన్సిలింగ్ ఇవ్వడానికి వైద్య ఆరోగ్యశాఖ నిరంతరం టెలి-మానస్ అనే ప్రోగ్రామ్ ద్వారా సిద్ధంగా ఉంది. సమస్యలు ఉన్నవారు వెంటనే 14416 నెంబర్ను సంప్రదించి సలహాలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సైకియాట్రిస్ట్ డాక్టర్ బి. భరత్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమ్మె నోటీస్

### 17న మహాధర్నాకు పిలుపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్, యు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం, ఏఐటీయూసీ అనుబంధ జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రంగంలోకి దిగింది. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామ రాజేష్ ఖన్నా గురువారం డీఎం అండ్ హెచ్ కార్యాలయంలో ఆఫీస్ సూపరింటెండెంట్ అనిల్ కుమార్ కు సమ్మె నోటీసు అందజేశారు. రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్, అక్టోబర్ పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలి. జీతాలు అందకపోవడంతో ఉద్యోగులు ఇంటి కిరాయిలు, పిల్లల ఫీజులు, కుటుంబ పోషణ కష్టంగా మారి దయనీయంగా ఉన్నారని తెలిపారు. తమ డిమాండ్లను నెరవేర్చకపోతే, ఈ నెల 17న హైదరాబాద్‌లోని కోఠి కమిషనర్ కార్యాలయం ఎదుట మహాధర్నా చేస్తామని రామ రాజేష్ ఖన్నా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆచంట అభిషేక్, వరంగల్ జిల్లా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అసోసియేషన్ జాయింట్ సెక్రెటరీ ఎం. శ్రీనివాస్ బాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పెరిక కుల ఐక్య సంఘం నూతన కమిటీ ఏకగ్రీవం

### ● రాష్ట్ర అధ్యక్షుడిగా యర్రంశెట్టి ముత్తయ్య



**వరంగల్ వాయిస్, హైదరాబాద్/కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన యర్రంశెట్టి ముత్తయ్య తెలంగాణ రాష్ట్ర పెరిక కుల (పురగిరి క్షత్రియ) ఐక్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హైదరాబాద్ కుత్బుల్లాపూర్‌లో రెండు రోజుల పాటు జరిగిన రాష్ట్ర సదస్సులో ఈ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య (భద్రాద్రి కొత్తగూడెం), గౌరవ అధ్యక్షులుగా లక్కర్సు ప్రభాకర్ వర్మ, అసోసియేట్ అధ్యక్షులు ఆక రాధాకృష్ణ, సాగాని హరికృష్ణ, ముఖ్య సలహాదారులు ముత్తినేని వీరయ్య (రాష్ట్ర వికలాంగుల సంస్థ చైర్మన్), చింతం లక్ష్మీనారాయణనాయకత్వ లక్ష్యాలు (యర్రంశెట్టి ముత్తయ్య)లు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షుడు యర్రంశెట్టి ముత్తయ్య మాట్లాడుతూ, పెరిక కుల ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేయడానికి శక్తికి మించి కృషి చేస్తానని తెలిపారు.నూతన కమిటీ నాయకులు గతంలో సంఘానికి నాయకత్వం వహించిన వారిపై తీవ్ర ఆరోపణలు చేశారు. కొత్తగా ఎన్నుకోబడిన సంఘం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో పెరిక కుల ఆత్మగౌరవ సంఘాలు నిర్మించి, హాస్టళ్లను నిర్వహించి, రాజకీయ, విద్య శిక్షణలు ఇస్తామని ప్రకటించింది.రాష్ట్ర, జిల్లా సంఘాలకు ఉన్న ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ఇటీవల ఎన్నుకోబడిన రాష్ట్ర కమిటీ వెంటనే రాజీనామా చేసి వైదొలగాలని కొత్త కమిటీ తీర్మానం చేసింది. రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి ముత్తయ్య వారి కమిటీకి మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య, బొలిశెట్టి రంగారావు, బరుపటి ప్రసాద్, డాక్టర్ కౌలయ్య, గంపా నాగరాజు సహా పలువురు కుల పెద్దలు అభినందనలు తెలిపారు.



# అది లేకపోతే నాకు నచ్చదు

## దకేరళ స్టోరీపై ఆదాశర్మ తాజా కామెంట్స్

వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుంటారు నటి అదా శర్మ. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ది కేరళ స్టోరీ 2023లో విడుదలైన ఈ సినిమా సినీ, రాజకీయ రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆ చిత్రం విడుదలైనప్పుడు దేశంలో సగం మంది తనను చంపాలని చూశారని అదా శర్మ తాజాగా వెల్లడిరచారు. రిస్క్ ఉన్న పాత్రలు చేసినప్పుడే కెరీర్‌కు మరింత విలువ పెరుగుతుంది. '1920' సినిమాతో నేను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. నా తొలి చిత్రమే పెద్ద సాహోసోపేతమని నేను భావిస్తాను. 'ది కేరళ స్టోరీ' విడుదలయ్యే వరకూ నాకు మంచి స్క్రిప్ట్ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసేదాన్ని. ఆ చిత్రం తర్వాత నా కెరీర్ మారిపోయింది. దాని తర్వాత 'బస్తర్: ది నక్సల్ స్టోరీ' చేశాను. ఈ రెండు చిత్రాలు విడుదలైనప్పుడు బెదిరింపులు ఎదుర్కొన్నాను. దేశంలో సగం మంది నన్ను చంపాలని కోరుకున్నారు. మిగతా సగం మంది నాపై ప్రశంసలు కురిపించారు. వారంతా నన్ను రక్షించారు' అని అదా తెలిపారు. స్క్రిప్ట్ ఎంపిక గురించి అదా మాట్లాడుతూ సవాలుతో కూడినవి మాత్రమే ఇష్టపడతానన్నారు. 'పాత్రలో భావోద్వేగం లేకపోతే నాకు నచ్చదు. యాక్షన్ సన్నివేశాలు ఉండాలి. నేను చేసే పాత్రలో ఎమోషన్ టచ్ ఉండాలి. అది చూసి నా కుటుంబం ఒకింత ఆందోళన చెందాలి. అవన్నీ లేకపోతే ఇక ఆ పాత్ర చేయడం ఎందుకు అని నాకు అనిపిస్తుందని అదా శర్మ చెప్పారు.



# నాని, రామ్‌చరణ్‌లతో దుల్కర్ పోటీ

ముగ్గురు సినిమాలు వచ్చే ఏడాదికి విడుదల

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలోని వివిధ భాషల్లో తమకంటూ సెపరేటు ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న స్టార్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు టాలీవుడ్ యాక్టర్లు రాంచరణ్, నాని, మాలీవుడ్ యాక్టర్ దుల్కర్ సల్మాన్. యాక్టింగ్‌కు సంబంధించి ఈ ముగ్గురిలో ఎవరి స్టైల్ వారిదే.. ఈ స్టార్ హీరోల సినిమాలు ఒకేసారి బరిలోకి దిగితే ఎలా ఉంటుంది. అవును ఇప్పుడు ఆ వార్తే ఒకటి ఫిలింనగర్ సర్కిల్ లో రౌండప్ చేస్తోంది. దుల్కర్ సల్మాన్ నటించిన కాంత 14న ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసిందే. దుల్కర్ సల్మాన్ మరోవైపు పవన్ సాదినేని డైరెక్షన్‌లో ఆకాశంలో ఒక తార సినిమాలో నటిస్తున్నాడు. అయితే ఈ సినిమా రాంచరణ్, నాని ప్రాజెక్టులతో కలిసి 2026లో విడుదల కానుందంటూ వార్త మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. నాని నటిస్తోన్న చిత్రం ది ప్యారడైజ్. ఈ మూవీ శ్రీరామ నవమి కానుకగా 2026 మార్చి 26న థియేటర్లలోకి రానుంది. రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం పెద్ది. ఈ మూవీ 2026 మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజా టాక్ ప్రకారం దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న ఆకాశంలో ఒక తార కూడా ఇదే సీజన్‌లో విడుదలకు రెడీ అవుతుందట. ఒకవేళ ఇదే నిజమైతే రాంచరణ్, నాని నుంచి దుల్కర్ సల్మాన్‌కు గట్టి పోటీ ఉండబోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# చిరకాల కోరిక తీరబోతుంది.

## దర్శకత్వం చేస్తానంటున్న రానా

నటుడు రానా తన చిరకాల కోరికను తీర్చుకోబోతున్నాడు. చిన్న వయసు నుండే రానా దర్శకత్వం మీద దృష్టి పెట్టాడు. కొన్ని డాక్యుమెంటరీలనూ తీశాడు. దాంతో ఎప్పటికైనా రానా మంచి దర్శకుడు అవుతాడని రామానాయుడు భావించారు. కానీ చిత్రంగా 'లీడర్' మూవీతో రానా హీరో అయిపోయాడు. ఆ తర్వాత నిర్మాతగా మారాడు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ తనకు నచ్చిన పనిని చేస్తూ ముందుకు సాగుతున్నాడు. అలానే రానా తమ్ముడు అభిరామ్ 'అహింస' మూవీతో హీరో అయ్యాడు. తాజాగా దుల్కర్ సల్మాన్ తో కలిసి రానా 'కాంత' సినిమాలో నటించాడు. అంతే కాదు దుల్కర్ తో పాటు దీనిని నిర్మించాడు. ఇందులో రానా నటుడిగా కొన్ని సినిమాలను వదులు కున్నాడు కూడా. ఈ నెల 14న 'కాంత' తెలుగు, తమిళ భాషల్లో విడుదల అవుతోంది. ఈ సందర్భంగా రానా దర్శకుడు కావాలనే తన కోరిక గురించి అభిప్రయాలు పంచుకున్నాడు. వచ్చే నెల 14న తాను దర్శకత్వం వహించే సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియచేస్తానని చెప్పాడు. రానా దర్శకత్వం వహించే సినిమాను ఓన్ బ్యానర్ లో చేస్తాడా? బయటి నిర్మాణ సంస్థలో చేస్తాడా అనేది తెలియాల్సి ఉంది.






# ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం

## దర్శకుడు రాజమౌళి వీడియో ప్రకటన

ప్రిన్స్ మహేశ్ బాబు, దర్శక ధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఎసెస్ఎంబి సినిమాకు సంబంధించిన ఈవెంట్ ఉంటుందా ఉండదా? అనే చర్చ రెండు రోజులుగా జరుగుతోంది. వరల్డ్ వైడ్ ఆడియెన్స్ ను దృష్టిలో పెట్టుకుని జియో హాట్ స్టార్ తో ఈ ఈవెంట్ ను రాజమౌళి బృందం ఎ□`లాన్ చేసింది. నవంబర్ 15వ తేదీకి ఈ మూవీపై హైప్ పెంచుతూ ఒక్కో పాత్రను పరిచయం చేస్తూ వస్తోంది. ఇప్పటికే శ్రుతీహాసన్ పాడిన పాటను రివీల్ చేసిన టీమ్, తాజాగా ప్రియాంక చోప్రా లుక్ ను సైతం విడుదల చేసింది. ఇదిలా ఉంటే... ఢల్లీలో జరిగిన బాంబ్ బ్లాస్ నేపథ్యంలో గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్ ఉండకపోవచ్చుననే ప్రచారం రెండు రోజులుగా జరుగుతోంది. దీనికి రాజమౌళి తెర దించారు. ఖచ్చితంగా ఈ వేడుక ఉంటుందని హామీ ఇచ్చారు. కాకపోతే... ఇది పబ్లిక్ ఫంక్షన్ కాదని, కేవలం ఆహ్వానితులకు మాత్రమే అక్కడ ప్రవేశం ఉంటుందని, రామోజీ ఫిల్మ్ సిటీకి ఎవరు ఏ మార్గం గుండా రావాల్సి ఉంటుందనే విషయంలో రాజమౌళి ఓ వీడియో ద్వారా వివరించారు. పోలీసు శాఖ విధించిన ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని తాము కూడా చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నట్టు రాజమౌళి తెలిపారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు, పెద్ద వారికి ఈ ఈవెంట్ లో పాల్గొనే అవకాశం లేదని స్పష్టం చేశారు. వారంతా జియో హాట్ స్టార్ లో చూసి ఆనందించవచ్చని చెప్పారు. రామోజీ ఫిల్మ్ సిటీ మెయిన్ గెట్ ను నవంబర్ 15వ తేదీ మూసి వేస్తున్నారని, దానికి ముందు, దాని తర్వాత ఉన్న మార్గాల ద్వారా ఈవెంట్ కు ఆహ్వానితులు రావాల్సి ఉంటుందని, వీలైనంత ముందుగా వస్తే మంచిదని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారు క్రమశిక్షణతో మెలగకపోతే కార్యక్రమం రద్దు అయ్యే ఛాన్స్ కూడా ఉందని రాజమౌళి పరోక్షంగా హెచ్చరించారు.

# బస్సులు పోయే.. పడవలు వచ్చే

- బీజేపీ వినూత్న నిరసన
- వరంగల్ బస్టాండ్ నిర్మించాలంటూ డిమాండ్
- పడవ ప్రయాణాన్ని ప్రారంభించిన గంట రవికుమార్
- సీఎం, మాజీ సీఎం, స్థానిక మంత్రికి ఉచిత ప్రయాణం అంటూ ఆఫర్




**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్ర రెండో రాజధానిగా వరంగల్‌ను తీర్చిదిద్దుతామంటూ ప్రగల్భాలు పలుకుతున్న సర్కార్ ఏళ్లు గడుస్తున్నా కనీసం వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులను చేపట్టకపోవడాన్ని నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినూత్న నిరసన తెలిపారు. బస్టాండ్ నిర్మాణ ప్రాంతంలోని గుంతల్లో వర్షపు నీరు చేరి నిండు కుండలా తలపించడంతో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ఆధ్వర్యంలో గురువారం పడవ ప్రయాణాన్ని ప్రారంభించారు. తెప్పలపై ఆ నీటిలో ప్రయాణించి పాలకులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నీటిలో పూలు జల్లి నిరసన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్, స్థానిక మంత్రి కొండా సురేఖకు ఉచిత ప్రయాణం అంటూ ఆఫర్ ప్రకటించారు. వారి మాస్కులు ధరించి నిరసనలో పాల్గొన్నారు.

## నయవంచన..

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు మాయల మరాఠీ పార్టీలని గంట రవికుమార్ మండి పడ్డారు. మాజీ ఎమ్మెల్యే వరంగల్ బస్టాండ్ పేరుతో నయవంచన చేస్తే.. ప్రస్తుత ఎమ్మెల్యే, మంత్రి కొండా సురేఖ అసమర్ధతతో బస్టాండ్ నిర్మాణానికి నోచుకోవడం లేదని దుయ్యబట్టారు. చారిత్రక నగరమైన వరంగల్‌కు బస్టాండ్ నిర్మాణానికి ఒక్క అడుగు ముందుకు పడలేదంటూ ఆరోపించారు. వరంగల్ ఆత్మగౌరవ పోరాటం మహా ధర్నా- 2 పేరుతో బీజేపీ వరంగల్ బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులకు ఉచిత పడవ ప్రయాణం అంటూ వినూత్న నిరసన చేపట్టారు. స్థానిక ఎమ్మెల్యే కొండా సురేఖ మంత్రిగా ఉన్నప్పటికీ బస్టాండ్ నిర్మాణాన్ని పట్టించుకోకపోవడం ఆమె అసమర్ధతకు నిదర్శనమని విమర్శించారు.

## కోట్ల రూపాయలు ఎటుపాయే..

ఎన్నికల ముందు అప్పటి బీఆర్ఎస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్ నిర్మిస్తున్నామంటూ ప్రగల్భాలు పలికారు. ఇదిగో.. నమూనా బస్టాండ్ అంటూ మాయమాటలు చెప్పి ఉన్నదానిని కూల్చాడని మండిపడ్డారు. ఆ తర్వాత కనీసం అటువైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని ఆరోపించారు. కాకతీయుల ఆర్థిక రాజధానిగా, పర్యాటక కేంద్రంగా విరాజిల్లుతున్న వరంగల్‌కు కనీసం బస్టాండ్ లేకపోవడం ఏంటని పర్యాటకులు ముక్కుమీద వేలు వేసుకుంటున్నారని వాపోయారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హృదయ్, అమృత్, స్మార్ట్ సిటీ వంటి ఎన్నో పథకాలకు భారీగా నిధులు కేటాయించి వరంగల్‌ను ప్రగతిదారిలో నడిపిస్తుంటే బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రం ఓరుగల్లు చరిత్రను భ్రష్టు పట్టిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.

## అభివృద్ధి పట్టదా..

వరంగల్ బస్టాండ్ నిర్మాణ పనులకు ఒక్క అడుగు ముందుకు పడకపోయినా ఇక్కడి బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ఎందుకు ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని గంట రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ రెండు పార్టీలకు ఓట్లు తప్ప వరంగల్ అభివృద్ధిపై కనీస పట్టింపులేదని మండిపడ్డారు. పేదల భూముల్ని కబ్జా చేయడం, సెటిల్‌మెంట్ పనుల్లో ఆ పార్టీల నేతలు బీజీబిజీగా ఉన్నారని విమర్శించారు. ఇక వారికి ప్రజా సమస్యలు ఏం పడతాయంటూ ఎద్దేవా చేశారు. ఓరుగల్లు సమగ్రాభివృద్ధి, అస్థిత్వం, ఆత్మగౌరవం కోసం బీజేపీ పాటు పడుతుందన్నారు. ఓరుగల్లు అభివృద్ధి కోసం ఇక ఉద్యమాన్ని ఉధృతం చేసి ఉమ్మడి జిల్లా మంత్రులు, శాసనసభ్యుల ఇండ్లను ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, రత్నం సతీష్, మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతిరెడ్డి, గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, జలగం రంజిత్ రావు, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గజ్జేల శ్రీరాములు, జిల్లా, మండల పదాధికారులు, వివిధ మోర్చా జిల్లా అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా మోర్చా నేతలు పాల్గొన్నారు.






# చెట్టును ఢీకొట్టిన కారు

☐ ఇద్దరు మృతి మరో ఇద్దరికి గాయాలు



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** చెట్టును కారు ఢీ కొట్టిన ఘటనలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన ఆత్మకూరు మండలంలోని పరకాల హైవే కొత్తగట్టు శివారులో బుధవారం అర్ధరాత్రి జరిగింది. ఆత్మకూరు ఎస్సై తిరుపతి కథనం ప్రకారం భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రేపాకపల్లి గ్రామానికి చెందిన పార్శ సంపత్, హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామానికి చెందిన బొంపల్లి కిషన్, ఆత్మకూరుకు చెందిన చింతపట్ల మురళీకృష్ణ, కామారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పోతరాజు వెంకటేష్ లు కారులో పరకాల నుంచి హనుమకొండకు బయలు దేరారు. అయితే మితిమీరిన వేగంతో ప్రయాణించిన వారి కారు అర్ధరాత్రి సమయంలో కొత్తగట్టు శివారులో రహదారి పక్కనున్న చెట్టును బలంగా ఢీ కొట్టారు. ఈ సంఘటనలో పార్శ సంపత్, బొంపల్లి కిషన్ అక్కడికక్కడే మృతి చెందారు. మురళీకృష్ణ, వెంకటేశ్వర్లకి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమాచారం తెలియగానే పోలీసులు హుటాహుటిని అక్కడకు చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. అదే విధంగా క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

- బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు తగవు
- శాసనమండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి



**వరంగల్ వాయిస్, బాలసముద్రం :** పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా మారకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని శాసనమండలి ప్రతిపక్షనేత, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి హితవు పలికారు. గత రెండు, మూడు రోజులుగా బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడం తగదన్నారు. ఇదే విషయాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కు తెలిపామన్నారు. బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా కార్యాలయంలో గురువారం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ భాస్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సిరికొండ మధుసూదనా చారి మాట్లాడుతూ కేసీఆర్ ఎంత ఎదిగినా ప్రజాస్వామ్యంలో ఎక్కడ కూడా ఇలాంటి దిగజారుడు రాజకీయాలు చేయలేదన్నారు. పోలీసుల కేసులకు అదరలేదు.. బెదరలేదన్నారు. వరంగల్ లో కుండపోత వర్షాల నేపథ్యంలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి వరదబాధితులను పరామర్శించడం మాని రాజకీయ పబ్బం గడుపుకున్నట్లు సాగిందని దుయ్యబట్టారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక ఎన్నికలకు వెళ్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఎవరి మెప్పు కోసం పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారంటూ ప్రశ్నించారు. మొదట కాళోజీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. 70 ఏండ్ల పాలనలో కాంగ్రెస్, బీజేపీలే ఎక్కువ కాలం ఈ రాష్ట్రాన్ని, జిల్లాను పాలించాయన్నారు. కానీ 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ పై కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టి, వేలాది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. మా విద్యార్థి నాయకులను పోలీసులతో అక్రమ కేసులు పెట్టించడం, కొట్టడం చేస్తున్నారు. ఇన్నాళ్లు సహించాం. ఇకపై పోరాడుతామంటూ వినయ్ భాస్కర్ ప్రకటించారు.

## బీఆర్ఎస్వీ నాయకుడికి పరామర్శ..

బీఆర్ఎస్వీ నాయకుడు గంద్రకోట రాకేష్ యాదవ్‌ను గురువారం న్యూశాయంపేటలోని వారి స్వగృహంలో శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదనా చారి, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, గులాబీ శ్రేణులు పరామర్శించారు. ఈ సందర్భంగా రాకేష్‌కు, వారి కుటుంబ సభ్యులకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ప్రశ్నించే పౌరసమాజం, యువతపై అక్రమ కేసులు నమోదు చేయడం, పోలీసులతో కొట్టించడంపై వారు నిలదీశారు. అనంతరం విద్యార్థి విభాగం ప్రతినిధులపై గత రెండు సంవత్సరాలుగా పెట్టిన కేసుల వివరాలను తెలుపుతూ.. వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులపై విచారణ జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పానుగంటి శ్రీధర్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనకరాజు, యువ నాయకులు నరేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com